


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 09 మే 2025
పేజీలు 9




# 'నేతా'ధికారులకు మేతలు..!

## అనధికారికం అడిగేదెవ్వరురా!?

- వ్యవసాయ భూముల్లో విస్తరిస్తున్న గాలిమరలు
- పంచాయతీ ఆదాయానికి తూట్లు
- గత స్థానిక అధికారులకు భారీగా ముడుపులు..??
- చర్యలకు జంకుతున్న ఈఓఆర్డీ, ఎంపిడిఓ..

పేజీ 3

ఏమీ లేని పేదవాడు చిన్నపాటి స్థలంలో ఇల్లు కట్టుకుంటే సవా లక్ష ఆంక్షలు చూపి అడ్డుకునే అధికారులు కళ్లెదుటే రూ. కోట్లు పెట్టి ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్లో గాలిమరలు ఏర్పాటు చేస్తుంటే చోద్యం చూస్తున్నారు. స్థానికంగా ఉన్న కొందరు అధికారులకు, నేతలకు " మేత"లు పడేసి ఇక ఈ అనధికారికాన్ని అడిగేదేవ్వరురా అన్న చందంగా సింగనమల నియోజకవర్గంలోని ఆ కొండ భూములను వారికి అడ్డగా మార్చుకున్నారని తెలిసింది.

సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్



## పటిష్ట భద్రత ఏర్పాట్లను చేపట్టండి..

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లాలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేయనున్నారని, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా గురువారం పుట్టపర్తి విమానాశ్రయం నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ రత్న,ఎస్ఎస్జి అధికారులతో కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. శుక్రవారం ఉదయం విజయవాడ నుండి ఉదయం 10.50 పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారని, ఇక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గంకు వెళ్తారన్నారు. తిరిగి మధ్యాహ్నం 3.00 గంటలకు హెలికాప్టర్ లో పుట్టపర్తి విమానాశ్రయానికి

మిగతా 2లో



## వాహనాలను పట్టుకోరు..
# కేసులు పెట్టరు..

- ఇష్టానుసారంగా చికెన్ వ్యర్థాల రవాణా
- చోద్యం చూస్తున్న పట్టణ పోలీసులు
- వ్యర్థాలు చేపలకు వేసి మళ్లీ చేపలు అమ్మకాలు

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి ప్రాంతంలో వివిధ చెరువుల్లో చేపల పెంపకం జరుగుతోంది.. చెరువుల్లో చేపల పెంపకానికి మేతగా కదిరి పట్టణంలో కోడి మాంసం వ్యర్థాలు వాహనాల్లో సేకరించి తక్కువ ఖర్చుతో లభిస్తుందన్న దురుద్దేశంతో కొందరు చేపల పెంపకం ధరలు కోడి వ్యర్థాలు చేపలకు మేతగా వేస్తూ ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసి ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారు. కదిరి పట్ట ణంలో దాదాపు 60 నుంచి 70 వరకు చికెన్ సెంటర్లు ఉన్నాయి.. ఈ చికెన్ వ్యర్థాల కోసం కొందరు నాలుగైదు వాహనాల్లో తరలిస్తున్నారు. వ్యర్థాలు తరలిస్తున్న సమయంలో ఇక్కడ వాహనం ఆపితే అక్కడ దుర్వాసన వెదజల్లుతోంది. కోడి మాంసం

మిగతా 3లో



## పెండింగ్ డిస్ట్రిబ్యూటర్ వ్యవస్థను
# పూర్తి చేసి ఆయకట్టుకు నీరివ్వాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** హంద్రీనీవా ప్రధాన కాలువ కింద చేపట్టిన పిల్ల కాలువలు అర్ధాంతరంగా ఆగిపోయాయని, డిస్ట్రిబ్యూటర్ వ్యవస్థను తక్షణమే పూర్తి చేసి గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందుబాటులోకి తేవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి విలేకరులతో

మిగతా 2లో

## డిసిహెచ్ఎస్ నియామకాలపై
# విజిలెన్స్ అధికారుల దాడులు

- జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ
- ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ అధికారులు
- బాధితులతో పూర్తిస్థాయిలో విచారణ
- డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ లో సమగ్ర విచారణ
- అనపర్తి కి చెందిన ప్రత్యేక బృందం విచారణ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

నగరంలోని పాతూరు లో ఉన్న సిడి ఆసుపత్రిలో ఉన్న డిసిహెచ్ఎస్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం విజిలెన్స్ అధికారులు ప్రత్యేకంగా విచారణ నిర్వహించారు. 2023 సంవత్సరంలో డీ సి హెచ్ ఎస్ పరిధిలో జరిగిన నియామకాలలో రోస్టర్ పాయింట్ల అవకతవకలపై సంబంధిత బాధితులు ఉన్నతాధికారులను సమగ్ర విచారణ జరపాలని కోరగా దానికి సంబంధించి గురువారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఎస్ పరిధిలో 2023 సంవత్సరంలో సెప్టెంబర్ నెలలో తొలి నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందులో రోస్టర్ పాయింట్లు పూర్తిగా అవకతవకల పరిస్థితిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా దానిని రద్దు చేశారు. అనంతరం 2023 అక్టోబర్ నెలలో రోస్టర్ పాయింట్లను కనీస నిబంధనలను పాటించకుండా ఎలాంటి ఇతర శాఖల వారితో వాటికి సంబంధించి నివేదికలు తీసుకోకుండా డిసిహెచ్ఎస్ పరిధిలోని ఉన్నతాధికారులు, మరియు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి ఇష్టానుసారంగా

మిగతా 4లో

## టిడిపి కార్యకర్త మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



నార్పల, మేజర్ న్యూస్ : నార్పల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయ కులు పోతులయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పోతులయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ మృతి చెందిన పోతులయ్య కుటుంబానికి టిడిపి పార్టీ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల ఆంజనేయులు, టిడిపి సీనియర్ నాయకులు ఆకు ల విజయ్‌కుమార్ బాబు, జీసీ బాబు, నరసింహ, క్షిష్టాయాదవ్ ,రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని.. పది వేల క్యూసెక్కులకు పెంచాలి

### సీఎం చంద్రబాబుకు ప్రజాసంఘాల బహిరంగ లేఖ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్ధ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం బాల రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనుల పరిశీలనకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పలు డిమాండ్లతో కూడిన బహిరంగ లేఖను గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువను మల్యాల నుంచి జీడిపల్లి వరకు 3850క్యూసెక్కుల వెడల్పుకు, జీడిపల్లి నుంచి చిత్తూరు జిల్లా వరకు కాలువ లైనింగ్ పనుల కోసం ప్రభుత్వం 2024 డిసెంబర్ 3వ తేదీ 404, 405 జీవోలను తెచ్చినట్లు, దీంతో ఉమ్మడి జిల్లాకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని రైతు సంఘాలు, ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలను కుదించే ఇలాంటి జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మల్యాల నుంచి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కుల కాలువ వెడల్పు పనులు, జీడిపల్లి నుంచి కిందికి జరిగే కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపాలన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్ధ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని, జీడిపల్లి నుంచి కిందకు ఆరు వేల క్యూసెక్కులకు, మడకశిర బ్రాంచ్ కాలువకు వెయ్యి క్యూసెక్కులకు కాలువ విస్తరణ పనులు పెంచాలని కోరుతున్నట్లు తెలిపారు. రాయలసీమలో ఉపకాలువల వ్యవస్థను మెరుగుపరిచి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3,45, 000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేశులు, రైతు సంఘం నాయకులు సీనప్ప, మురళి, కుమ్మరి వెంకటేశులు, సుంకన్న, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్సీపీ నాయకులు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలంలో వివాహ శుభకార్యాలకు, గృహప్రవేశం కార్యక్రమాల్లో వైయస్సార్ నాయకులు పాల్గొన్నారు. భూప సముద్రం వైయస్సార్సీపి నాయకులు గొల్ల శ్రీపతి కుమార్తె వివాహానికి పులకుంట పూజారి పల్లప్ప కుమారుని వివాహంలో పాల్గొని పోలీస్ హోమ్ గార్డ్ వీరమ్మ కుమారుడు వివాహంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పెద్దల సమక్షంలో మూడు ముళ్ళ బంధంతో ఒక్కటైనా మీ దాంపత్య జీవితం పిల్లాపాపలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ శుభకార్యాల్లో పాల్గొన్న, మాధవరెడ్డి, బోర్వెల్ ఆనంద్ రెడ్డి, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిల్, వైయస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్‌గా జగదీశ్వరి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్గా డాక్టర్ జగదీశ్వరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. క్యాజువాలిటీలో విధులు నిర్వహిం చేందుకు మెడికల్ ఆఫీసర్గా ఇటీవల జరిగిన నియామకాలలో ఆమెను మెడికల్ ఆఫీసర్గా నియ మించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలకమైన క్యాజువాలిటీలో విధులు నిర్వహించడం బాధ్యతాయుతమైనదని ఆమె తెలిపారు. పల్మనాలజీలో పీజీని పూర్తి చేశానని తెలిపారు.

## పటిష్ట భద్రత ఏర్పాట్లను చేపట్టండి..

» మొదటి పేజీ తరువాయి

చేరుకుంటారని, కొంత సమయం విమానాశ్రయంలో విశ్రాంతి తీసుకొని బెంగళూరు విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారన్నారు. ఏఎస్ఎల్ (అడ్వాన్స్ డ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.

## మూగ జీవాలకు ఉపయోగపడుతున్న నీటి తొట్లు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రతి పంచాయతీలో మూగజీవాలకు నిమిత్తం నీటి తొట్లు నిర్మించేందుకు ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వేసవిలో మూగ పశువులు దాహార్తి తీర్చేందుకు తొట్లను అధికారులు సిద్ధం చేశారు మండలంలో 25 పంచాయతీలు ఉండగా 30 నీటి తొట్లను మంజూరు చేయగా ప్రస్తుతం 12 నీటి తొట్లు ఉపాధి హామీ పథకం కింద నిర్మించారు నిర్మించిన గ్రామాలలో పశువులకు దాహార్తినే తీర్చుతున్నారు కొన్ని గ్రామాల్లో ప్రభుత్వం స్థలం లేకపోవడంతో అనుకూలమైన ప్రదేశంలో నిర్మిస్తున్నంగా ఆటంకాలు ఎక్కువ అవుతున్నాయని ఉపాధి సిబ్బంది విచారణ వ్యక్తం చేస్తున్నారు రావుడికి పెద్దవడుగూరు గ్రామంలో నిర్మించిన నీటి తొట్ల ముగజీవాలకు ఎంతో ఉపయోగకరంగా మారాయి మిగిలిన గ్రామాల్లో కూడా ఇలానే పూర్తిచేస్తే పశువుల దాహార్తి సులభతరంగా మారుతుందని ఇందుకు ఆయా పంచాయతీల్లోనే ప్రజలు నాయకులు అధికారులు సహకారం అందించాలని ఉపాధి హామీ పథకం ఏపీడీ పుల్లారెడ్డి తెలిపారు.

## కుందుర్పి కేజీబీవీ వద్ద రోడ్డు ప్రమాదం

### గాయపడ్డ జడ్పిటిసి రాధాస్వామి, ఉప్పర రాజు, బోల్తా పడ్డ ట్రాక్టర్

### చికిత్స పొందుతూ ఉప్పర రాజు మృతి







కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పి గ్రామ శివారులో స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వద్ద గురువారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుందుర్పి జడ్పిటిసి రాధాస్వామి గాయపడగా, ఆయన వాహనంలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి ఉప్పర రాజు మృతి చెందాడు. కుందుర్పి చెరువు రోడ్డు నుండి జడ్పిటిసి రాధాస్వామి, ఆయన మిత్రుడు ఉప్పర రాజులు ద్విచక్ర వాహనంలో వస్తుండగా కుందుర్పి గ్రామంలో నుండి రాళ్లతో బయలుదేరిన ట్రాక్టర్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న ఉప్పరరాజు, జడ్పీటీసీ రాధాస్వామిలు తీవ్రంగా గాయపడ్డారు. బైకును తప్పించబోయిన రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో అది విరిగిపోయి ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ డ్రైవర్ పరమేశ్వర్ గాయాలు కావటంతో కుందుర్పి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన ఉప్పర రాజ్ కుమార్ ను మరియు జడ్పిటిసి రాధాస్వామిని 108 సహాయంతో కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పర రాజు(40) మృతి చెందగా మెరుగైన వైద్యం కోసం జడ్పిటిసి రాధాస్వామిని అనంతపురం తరలించారు. మృతుడు ఉప్పర రాజుకు భార్య కమలమ్మ ఒక కొడుకు కూతురు ఉన్నారు. ఉప్పర రాజు మృతితో కరిగానపల్లిలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. పంచనామా నిమిత్తం రాజు మృతదేహాని కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రిలో ఉంచారు.

## సుడి బండి కింద పడిన వ్యక్తికి గాయాలు

### బండి శూల తిరుణాల ఉత్సవంలో అపశృతి

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని గుత్తి అనంతపురం సమీపంలో జరుగుతున్న సుంకులమ్మ ముత్యాలయ్య తిరుణాల ఉత్సవ సందర్భంగా గురువారం ఎద్దులతో సుడిబండిని లాగించే క్రమంలో అపశృతి చోటుచేసుకుంది. వెంకటం పల్లి గ్రామానికి చెందిన సిద్ధపు రాజు అనే వ్యక్తి సుడి బండిని లాగించే క్రమాన్ని తిలకిస్తుండగా సుడి బండి కింద కాళ్లు పడడంతో గాయాల పాలయ్యారు. చికిత్స కోసం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## కనేకల్లులో ఉచిత ఖత్నా క్యాంప్




కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలో ముస్లిం సోదరులకు మరియు సమస్య ఉన్న హిందూ సోదరులకు ఉచితంగా ఖాత్నా (కట్ట) చేయడానికి ఎస్ ఎస్ బి హెల్త్ కేర్ సెంటర్ నందు మే 11వ తేదీన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఖాత్న క్యాంపును కనేకల్ మండలము బొమ్మనహాల్ మండలం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఆరోహి ఒక ప్రకటన తెలియజేశారు. బొమ్మనహాళ్ మండలం కనేకల్ మండలం ప్రజలు ఎస్ ఎస్ బి సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ ఆరోహి మరియు హాస్పిటల్ చైర్మన్ షాకీర్ మరియు స్నేహితులు షేక్ గౌస్, పీర్ భాష, ఫజులుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

## పెండింగ్ డిస్ట్రిబ్యూటర్ వ్యవస్థను పూర్తి చేసి ఆయకట్టుకు నీరివ్వాలి

» మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. గతంలో హంద్రీనీవా ప్రధాన కాలువ కింద చేపట్టిన ఉప కాలువల వ్యవస్థ అర్ధాంతరంగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువల వెంబడి కంప చెట్లు పెరిగిపోయి కాలువలు ఎక్కడికక్కడ అధ్వానంగా తయారై అధ్వాన స్థితికి చేరుకున్నాయని గుర్తు చేశారు. ఉప కాలువల వెంబడి సెట్టర్లు, వంతెనలు, కంప చెట్ల తొలగింపు పనులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండో దశలో చేపట్టిన కాలువ లైనింగ్ పనులు వెంటనే నిలిపివేయాలని సూచించారు. జిల్లాలో పండించిన మిర్చి పంటకు సరైన మద్దతు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని అన్నారు. రైతుల నుంచి మిర్చి పంటను సరైన మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిసిసి అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, సోనియా సీనా, బ్యాళ్ళ ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విడపనకల్ పిహెచ్‌సి నూతన వైద్యులుగా కె మస్రద్ జహ



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రములో స్థానిక పి హెచ్ సి కేంద్రం నందు గురువారం నూతన వైద్యులుగా కె మస్రద్ జహ విధుల్లో చేరడం జరిగింది.

వాహనాలు పట్టుకోరు..

# కేసులు పెట్టరు..

▸▸ మొదటి పేజీ తరువాయి

వ్యర్థాలు వారికి ప్రతిరోజు వ్యాపారంగా మారింది. కోడి వ్యర్థాల మాంసం చేపలకు ఆహారం వేయడం వల్ల అవి తిని అతి తక్కువ లోనే పెద్ద చేపలుగా ఉత్పత్తి కావడం వాటిని మళ్లీ పట్టణ వాసులకు విక్రయించడం ఇలా రోగాల బారిన ప్రజలు పడుతున్నారు. పోలీసులది ప్రేక్షక పాత్ర

పట్టణంలో ప్రతి రోజు నాలుగైదు వాహనాల ద్వారా కోడి వ్యర్థాలు సేకరిస్తున్నారు. ఇలాంటి కోడి మాంసాన్ని చేపలకు వేయడం వల్ల ప్రజలు రోగాల బారిన పడతారని తెలిసినా కూడా ఆ వాహనాలను అడ్డుకోవాలని, వ్యర్థాలు తరలించే వారిపై కేసులు పెట్టాలన్న ఆలోచన కూడా చేయడం లేదని పట్టణవాసులు తీవ్ర విమర్శలు గుప్పిస్తు న్నారు. వ్యర్థాలు ఊరికి దూరంగా పడేయాలని చికెన్ సెంటర్ల యజమానులకు హెచ్చరిస్తే ప్రైవేటు వ్యక్తులు ఇలా వ్యవహరించారని పట్టణవాసులు పేర్కొంటున్నారు. వ్యర్థాలు తరలించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై కేసు నమోదు చేయాలని పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు. రోజు నాలుగైదు వాహనాల ద్వారా వ్యర్థాలు స్వీకరిస్తున్న కూడా మున్సిపల్ అధికారులు, పోలీసులు తమకేమీ పట్టదని.. చోద్యం చూడటం అధికారుల వంతుగా మారి. ఇప్పటికైనా వ్యర్థాలను తరలిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

---

# "నేతా"ధికారులకు మేతలు.!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### పన్నులు చెల్లించకుండా పంచాయతీ ఆదాయానికి తూట్లు

సహజ సిద్ధంగా వెలువడే గాలి ఆధారిత పవన విద్యుత్తుకు ప్రభుత్వాలు రాయితీ ఇస్తూ ప్రోత్సహిస్తున్నాయి. అనంతపురం జిల్లాలో ముఖ్యంగా గాలిమరలు ఉరవకొండ, కళ్యాణదుర్గం, బుక్కరాయసముద్రం, తాడిపత్రి, నార్పల తదితర ఎత్తైన ప్రాంతాల్లో పలు కంపెనీల వారు గాలిమరలు ఏర్పాటు చేసుకుని తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పవన విద్యుత్ ఉత్పత్తి చేయాలంటే ముందుగా ఆయా కంపెనీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పలు అనుమతులు పొందాలి. తదనంతరం వారు ఏ ప్రాంతంలో గాలిమరలు ఏర్పాటు చేయాలనుకుంటున్నారో ఆ గ్రామం పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంచాయతీ తీర్మానం తప్పనిసరిగా చేసుకొని అన్ని రకాల స్థానిక నిబంధనలు పాటించి పన్నులు చెల్లించాలి. అయితే నియోజకవర్గం నార్పల మండలంలోని గూగూడు, రంగాపురం పంచాయతీలో పంచాయతీ అనుమతులు లేకుండానే కొందరు నాయకులు అధికారులతో చేతులు కలిపి యథేచ్ఛగా గాలిమరల్లో వ్యాపారం సాగిస్తున్నారని తెలిసింది. విషయం తెలుసుకొని ఉలిక్కిపడ్డ సర్పంచ్ ఎవరో చెబితే గాని పాపం ఆయనకు తెలియలేదు.. ఆ గాలిమర్ల నుండి పంచాయతీకి బోలెడంత ఆదాయం వస్తుందన్న విషయం. అందులోనూ ఆ ప్రాంతంలో విచ్చలవిడిగా గాలిమరలు వెలిశాయి. ఏమి అనుమతి తీసుకున్నారప్ప అని స్థానిక సర్పంచ్ సంబంధిత పంచాయతీ కార్యదర్శిని అడగగా మాట తడబడుతూ ఆ అధికారి నోరు వెళ్ళబెట్టిన సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. అనుమతి తీసుకుని ఉంటే ఆ పత్రాలను చూపాలని సర్పంచ్ ఈవో ఆర్థి శైలజా రాణి ని అడగడంతో, ఆమె సైతం ఇరు పంచాయతీ కార్యదర్శుల ని తక్షణం ఆ పత్రాలు చూపించమని ఆదేశించడంతో అనుమతులు లేదన్న విషయం అలా వెలుగులోకి వచ్చిందని తెలిసింది. ఆ పంచాయతీకి ఈ ఆదాయం మాటేంటి? ఏ పంచాయతీ పరిధిలో ని భూముల్లో భూముల్లోని గాలిమరలు ఏర్పాటు చేయాలంటే మొదట నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందాలి, దాని తర్వాత లైసెన్స్ ఫీజుతో పాటు దాదాపు 14 రకాల అనుమతులు పొందాలి, ఇవేకాక గ్రామపంచాయతీ ఆస్తులకు ఎలాంటి నష్టం కలిగించనని లికిత పూరకమైన హామీ ఇవ్వాలి, ఒకవేళ పంచాయతీకి ఈ గాలి మరల నుండి ఎలాంటి నష్టం జరిగిన తక్షణం వాటిని తొలగించే అధికారం స్థానిక పంచాయతీ సర్పంచ్ కు ఉంటుంది. అయితే ఇవేవీ లేకుండానే గాలిమరల నిర్వాహకులు పవన విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటూ యథేచ్ఛగా లాభాలు సంపాదిస్తున్నారని సమాచారం. మరి ఈ విషయంపై స్థానిక ఈఓఆర్డి, ఆ పైనున్న మండలాధికారి ఏ విధంగా స్పందిస్తారో... లేదో వేచి చూడాల్సిందే.

---

# ప్రాథమిక సహకారసంఘం రైతులకు మట్టి పరీక్షలపై అవగాహన

### టెక్నికల్ వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం లోని కూడేరు రైతు సేవా కేంద్రము లో గురువారం మండల ప్రాథమిక వ్యవసాయ సంఘము సభ్యులకు, రైతులకు మట్టి పరీక్షల కేంద్రం, టెక్నికల్ వ్యవసాయ అధికారి శ్రీనాథరెడ్డి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ప్రపంచం లోని వాతావరణ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాస్త్ర వేత్తలు వాతావరణ మార్పు గురించి భయపడు తున్నారని కారణం రైతులు అవగాహన లేకుండా విచక్షణా రహితంగా రసాయనిక ఎరువుల వాడకం, పరిశ్రమల, వాహనాల ద్వారావిడుదలయ్యే వాయు కాలుష్య కారకాలైన కార్బన్ డై ఆక్సైడ్,మీథేన్, మరియు నైట్రస్ ఆక్సైడ్ లాంటి హరిత వాయువుల వల్ల భూమి వాతావరణం త్వరగా వేడెక్కడం వలన రుతుపవనాల అడ్డగింపు, దిశ మార్చుకోవడం, కొన్నిదేశాలో కరువులు, వరదలు, మరియు అంటువ్యాధుల త ద్వారా జరుగుతున్న అనర్థాలను కట్టిడి చేసి భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు కలగకూడదనీ వ్యవసాయ శాస్త్ర వేత్తలు వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించి పరిక్షా పలితాల ఆధారంగా సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించి , కేవలం రసాయనిక ఎరువులే కాకుండా పచ్చిరొట్ట ఎరువులను, సూక్ష్మ పోషక పదార్థాలను నేలను దుక్కి చేసే టప్పుడు వాడటం వల్ల పెట్టుబడులు ఆదా అవడమే కాక సుస్థిర ఆదాయం తో పాటు నేల ఆరోగ్యం మరియు పర్యావరణం కూడా కాపా డబడుతాయని శ్రీనాథ రెడ్డి రైతులకు తెలియ చేసారు. తరువాత మట్టి పరీక్షలను రైతులు ఏవిధంగా, ఎక్కడ సేకరించాలి, ఎక్కడ సెకరించకూడదు, మొదలగు విషయాలను తెలియచేసారు.

గత సంవత్సరం మట్టి పరీక్షలు చేసుకున్న రైతులకు మట్టి పరీక్షల ఫలితాల కార్డులను అందచేసారు,రైతులు అడిగిన సందేహాలకు సమాధానం తెలియచేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ,మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది ఇందుమతి, రామాంజనేయులు,ఏఈవో, శైలజ, రైతుసేవాకేంద్రం సిబ్బంది రాజకుమార్, సాజియా, రైతులు పాల్గొన్నారు.

---

### డిఎస్సీ అభ్యర్థుల మానసిక క్షోభను

# దూరం చేయండి..

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు విన్నవించిన హిందీ సేవాసదన్ వ్యవస్థాపకుడు యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.గైబువల్లి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామి అనుసారంగా ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు తీసుకున్న వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ మీద మొదటి సంతకం పెట్టడం జరిగినది. దీనిలో భాగంగా మొదటి టెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం, టెట్ ఫలితాలు వెల్లడించిన తరువాత ఎస్సీ వర్గీకరణ వలన నోటిఫికేషన్ ఆలస్యం కావడం తరువాత నోటిఫికేషన్ విడుదలైన తరువాత రాష్ట్రంలో డిఎస్సీ పరీక్షకు సన్నద్ధమవుతున్న లక్షల మంది అభ్యర్థులు ఆనందపడ్డారు. అయితే నోటిఫికేషన్నకు పరీక్షకు 45 రోజులు సమయం ఇవ్వడం, ఇంటర్, డిగ్రీలలో ఉత్తీర్ణత శాతం 50 శాతం ఇవ్వడం, గత ప్రభుత్వ నోటిఫికేషన్లో ఓ.సి. అభ్యర్థులకు 44 సంవత్సరాలు, ఇప్పటి నోటిఫికేషన్లో కూడ 44 సంవత్సరాలనే చూపిండం డిఎస్సీ అభ్యర్థులలో తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ సమస్యలు ప్రభుత్వం తీర్చలేనివి ఏమి కాదు పాలనలో అపార అనుభవం వున్న డిఎస్సీ అంటేనే చంద్రబాబు నాయుడు అనే బ్రాండ్ తెలుగు రాష్ట్రాలలో ఉపాధ్యాయులకు, ప్రజలకు, డిఎస్సీ అభ్యర్థులకు వుంది. కావున డిఎస్సీ నోటిఫికేషన్ తేది నుండి పరీక్ష సమయమునకు 90 రోజుల గడువు ఇవ్వాలని, ఓ.సి. అభ్యర్థులకు 48 సంవత్సరముల వయస్సు సడలింపు ఇవ్వాలని, అన్ని క్యాటగిరి అభ్యర్థులకు ఇంటర్, డిగ్రీ పరీక్షలలో 40 శాతం మార్కులకే అవకాశం ఇవ్వాలని అదే విధంగా డిఎస్సీ పరీక్షలో నోటిఫికేషన్లో ఇచ్చిన విధంగా నార్మలైజేషన్ లేకుండా ఒక సబ్జెక్టుకు ఒక జిల్లాలో ఒకేసారి ఆన్లైన్ పరీక్షలు నిర్వహించే విధంగా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసి లక్షల మంది డిఎస్సీ అభ్యర్థుల మానసిక క్షోభను దూరం చేయాలని హిందీ సేవాసదన్ వ్యవస్థాపకులు మరియు యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.గైబువల్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ పత్రికా ముఖంగా విన్నవించారు.

---

# సీయోను ప్రార్థన మందిరంలో పిల్లల విబిఎస్ కార్యక్రమం






**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో రెవరెండ్ మత్తయి ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు చిన్నపిల్లల (విబిఎస్ – 2025) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గురువారం పిల్లలందరూ ర్యాలీగా మందిరం నుండి బస్టాండ్ వరకు ఏసుప్రభు సంకీర్తనలను పాడుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మందిర ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరిశుద్ధ గ్రంథంలోని దేవుని వాక్యాలకు సంబంధించిన సందేశాలను పిల్లలు విన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో పరిశుద్ధ గ్రంథంలోని వాక్యాలను పట్టించడం పాటలు పాడడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం నాడు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రసాద్, పాస్టర్ డేవిడ్ మండలంలోని సీయోను మందిరానికి సంబంధించిన పాస్టర్లు సంఘ సభ్యులు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జనసేన నాయకులు బళ్లారి అనిల్ దంపతులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నారాయణపురం లో శ్రీ సీతారా ముల లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ధ్వజ ప్రతిష్టాపన నూతన దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గురువారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా దేవత మూర్తులకు కలశాభిషేకం, పంచ అమృత అభిషేకం పుష్పాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలతో పాటు జనసేన నాయకులు బళ్ళారి అనిల్ కుమార్ దంపతులు స్వయంగా వివిధ కృతువులలో పాల్గొన్నారు.

---

### పాక్ ఉగ్రస్థావరాలపై

# దాడిని స్వాగతిస్తున్నాం

### బిజెపి మండల అధ్యక్షులు కురువ తిప్పేస్వామి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ వైమానిక మిసైల్ ద్వారా జరిపిన దాడులను కనేకల్ మండల బిజెపి అధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ మండల అధ్యక్షులు, మల్లయ్య చౌదరి, విశ్వహిందూ పరిషత్ రవి, జీవన్ ఇతర నాయకులు స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి మండల అధ్యక్షులు కురుబ తిప్పేస్వామి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరతో ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులను మట్టు పెట్టిందని, హహాల్గాం ఉగ్రదాడికి భారతమాత నుదుటిపైన జరిగిన దాడిగా భావించి ఆ రక్తాన్ని సింధూరంతో పోల్చుతూ ప్రధానమంత్రి ఈ ఆపరేషన్కు సింధూర అనే పేరు పెట్టడం జరిగింది. హిందువుల హైందవ మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారు. దీనికి స్పందనగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూరంను భారతదేశం అంతటా హర్షిస్తుందన్నారు. సింధూరం అంటే భారత సంప్రదాయంతో ఒక స్త్రీ మహిళ తన భర్త బ్రతికి ఉన్న ప్రతికగా ఆమె నుదుటిన సింధూరం ఆమె గౌరవానికి భద్రతకు సంప్రదాయానికి హిందుత్వంలో భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగా భావిస్తారు మన హిందువులు. ఉగ్రవాది దాడులు జరగకుండా మన దేశ ఆర్మీ వారు పాకిస్తాన్ కి సరైన గుణపాఠం నేర్పారు. ఆర్మీ సోదరులందరికీ మా వందనాలు సెల్యూట్, అలాగే పాకిస్తాన్ ఉగ్ర భూతాన్ని తరిమికొట్టాలి భారత ఆడపడుచులకు తండ్రిలాగా పెద్ద లాగా ఉన్న మన దేశ ప్రధానమంత్రి మోడీ మన ఇండియన్ ఆర్మీకి మనమందరము వారికి అండగా నిలిచి మద్దతు తెలిపాలని మనమంతా వారికి సహకరించాలని బీజేపీ నాయకులు తెలిపారు.



## ప్రధాన డ్రైనేజీలో పూడికతీత పనులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలు ముంపుబారిన పడకుండా ప్రధాన డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు గురువారం ప్రారంభించినట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే ముత్రాసి కాలనీ, బైపాస్ రోడ్డు, పార్వతి నగర్ తదితర ప్రాంతాల్లో చేపట్టిన పూడికతీత పనులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. రాబోవు 10 రోజుల్లో ప్రధాన కాలువలన్నింటిలో పూడికతీత పనులు పూర్తి కావాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈ నరసింహులు, శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ను సన్మానించిన మండల నాయకులు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని టీడీపీ కార్యకర్త వీరనారప్ప ఇంట జరిగిన శుభకార్యక్రమంకు హాజరైన ఏడిసిసి బ్యాంక్ ఉమ్మడి అనంతపురం బ్యాంకు చైర్మన్, ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి,ద్విసభ్య కమిటీ సభ్యుడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డిని టిడిపి నాయకులు ,కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్, లక్ష్మినారాయణ, ఎస్ నారాయణస్వామి, చెరుకూరి నారాయణస్వామి పాల్గొన్నారు.

## హంద్రీనీవా ప్రాజెక్టు కాలువను పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మించాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహిరంగ లేఖ




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఓపిడిఆర్, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామంలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని పరిశీలించడానికి వస్తున్నందుకు వారికి హంద్రీనీవా కాల్వ ను పదివేల క్యూసెక్కుల కెపాసిటీతో కాలువను వెడల్పు చేయాలని కోరుతూ బహిరంగ లేఖను విడుదల చేయడం జరిగినది. హంద్రీనీవా ప్రాజెక్టు కాలువను మల్యాల నుండి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 3850 క్యూసెక్కుల కెపాసిటీతో కాల్వను వెడల్పును, జీడిపల్లి రిజర్వాయర్ నుండి కుప్పం వరకు కాలువ లైనింగ్ పనులు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం జీవో నెంబర్ 404, 405ను విడుదల చేయడం జరిగినది. ఈ జీవోను అనంతపురం జిల్లా వామపక్ష పార్టీలు, రైతు సంఘాలు, మేధావులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. అయినా ప్రభుత్వం జిల్లా ప్రయోజనాలను దృష్టిలో ఉంచకుండా మొండిగా అనాలోచితంగా కాలువను వెడల్పు చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. ఇప్పటికైనా అనంతపురం జిల్లా మంత్రులు పయ్యావుల కేశవులు, సత్య కుమార్ యాదవ్, సవితమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని హంద్రీనీవా ప్రాజెక్టు గురించి ప్రజల ఆకాంక్షలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి హంద్రీనీవా ప్రాజెక్టును పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువను వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపిడిఆర్) జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, సత్తార్, రామాంజనేయులు, సభ్యులు రామ్ దాస్, భాషా, గోపి, తదితరులు పాల్గొనడం జరిగినది.

# డిసిహెచ్ఎస్ నియామకాలపై విజిలెన్స్ అధికారుల దాడులు

▸▸ మొదటి పేజీ తరువాయి

కనీస రోస్టర్ పాయింట్లను పట్టించుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడమే కాకుండా వాటి ఆధారంగా నియామకాలను తూతూ మంత్రంగా భర్తీ చేశారు. దీంతో సంబంధిత బాధితులు ఉన్నతాధికారులను ఆశ్రయించి దీనిపై సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు.

### ప్రత్యేక బృందం నియామకం

అనపర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు చెందిన డాక్టర్ పద్మశ్రీ, ఆఫీస్ సూపరింటెండెంట్ రమాకాంత్ రెడ్డి, తో పాటు రాజా అనే ముగ్గురు ప్రత్యేక బృందాన్ని అనంతపురం నగరంలోని పాతూరు లో ఉన్న సిడి ఆసుపత్రిలో ప్రత్యేక బృందంతో సమగ్ర విచారణను నిర్వహించారు.

ఈ అంశానికి సంబంధించి కనీస నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా నిర్వహిం చిన పోస్టుల భర్తీ వ్యవహారంపై బాధితులతో సమగ్రంగా విచారించారు. వారికి జరిగిన అన్యాయంపై వారి వద్ద ఉన్న పూర్తి సమాచారాన్ని సేకరించారు. అదేవిధంగా దీనికి అనుబంధంగా వివిధ జిల్లాలలో చేసిన నియామకాల ప్రక్రియకు సంబంధించి నివేదికలను సైతం వారు సేకరించారు.




### ఎందుకింత నిర్లక్ష్యం

గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉద్యోగ నియామకాలను అదేవిధంగా ప్రత్యేకమైన దృష్టితో ఆసుపత్రులలో నెలకొన్న అనేక ఇబ్బందులను ఆధారంగా చేసుకుని పెద్ద ఎత్తున నియామకాలను చేపట్టింది. కానీ అనంతపురం జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు మరియు ఉద్యోగి తమ స్వార్ధ ప్రయోజనాలతో ఇష్టానుసారంగా నియామకాలను చేశారని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున దుమారం రేపిన నేపథ్యంలో దీనిపై సమగ్ర విచారణ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇందులో కీలకంగా వ్యవహరించిన ఆ ఉన్నతాధికారితో పాటు ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత బాధితులు తీవ్ర స్థాయిలో వారిపై మండిపడుతున్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## వైభవంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం

### అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న భక్తులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ విశ్వ వసు నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి గురువారం బెలుగుప్ప గ్రామం నందు వెలసిన శ్రీ విరూపాక్షేశ్వర స్వామి ఆశ్రమ నందు స్వామివారి ఆరాధన మరియు రథోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గురువారం (రథోత్సవం) ఉదయం 8 గంటలకు స్వామి వారికి గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, దేవనాండి పూజ, పంచగవ్య, ఆరాధన, రక్షాబంధనం, ఆచార్యాది, ఋత్వక్వరణం, నవగ్రహపూజ పురోహితులచే కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రధానకలశ స్థాపన నూతనంగా చేయించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి, గోవిందమ్మ అమ్మవారి, విగ్రహాలకు పంచగవ్య అభిషేకం, పంచామృత అభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, నేత్రోన్మిలనం, పూజా కార్యక్రమం నిర్వహించి, 10:30 నుండి రథం దగ్గర నూతన రథాంగా ప్రకరణ, హెూమము, రథబలి, పూర్ణహుతి కార్యక్రమాలు పూజలు నిర్వహించి మధ్యాహ్నం 12 గంటల నుండి నారాయణ సేవ (అన్నదాన) కార్యక్రమం




చేపట్టారు మధ్యాహ్నం 3:02 నిమిషాలకు అశేష భక్త జనుల మధ్య (మండలంలోని ఇతర గ్రామాల భక్తులు, ప్రక్క రాష్ట్రం కర్ణాటక నుంచి వచ్చిన భక్తులతో) మేళ తాళాలతో డ్రమ్స్ తో రథమునకు రకరకాల పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహాలను ఆ రథ%శీ%లో ఉంచి శుభ ఏకాదశి గడియలు నందు రథం పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ పీఠాధిపతులు శ్రీ ఈశ్వర స్వామి ఆధ్వర్యంలో స్వామివారి భక్తులు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై శివ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు





### రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**వజ్రకరూర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లను వేగవంతంగా చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ విస్తరణ పనులు, గ్రామసభకు సంబంధించి ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఏర్పాట్లు ఎంతవరకు పూర్తి అయ్యాయి, ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి కేశవ్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని పెంచే పనులన్నింటిని పరిశీలించడానికి వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

హెలిపాడ్, హంద్రీనీవా ప్రధాన కాలువ, ప్రజా వేదిక సభకు సంబంధించి ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. సభకు హాజరయ్యే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాహనా ల పార్కింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ కార్యాలయం అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుదారులకు శుభవార్త

### తహసిల్దార్ పుణ్యవతి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం లోని గ్రామ సచివాలయ కేంద్రాలలో కొత్త రేషన్ కార్డులకు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని బుక్కరాయసముద్రం మండల తహసిల్దార్ పుణ్యవతి తెలిపారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ పౌర సరఫరాల శాఖ కమిషనర్ విజయవాడ. మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని. కొత్త రేషన్ కార్డు పొందాలన్నా. రేషన్ కార్డులో పేరు మార్చుకోవాలన్న. హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేసుకోవాలి.రేషన్ కార్డులో కొత్తగా కుటుంబ



సభ్యుల పేర్లు ఎక్కించుకోవచ్చు.రేషన్ కార్డు వద్దనుకుంటే తొలగింపునకు దరఖాస్తు చేసుకోవచ్చు. కుటుంబ విభజనలో భాగంగా కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తారు. రేషన్ కార్డులో చిరునామా మార్చుకోవచ్చు. తప్పులున్న సరిచేసుకోవచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలకు రేషన్ కార్డు లేకపోతే కొత్త కార్డుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. మండల వ్యాప్తంగా అర్హులైన వారు కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ పుణ్యవతి తెలిపారు.



## రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

గాండ్లపెంట, మేజర్ న్యూస్: గత నెల 12న నల్లమాడ మండలం లోని అరవాండ్లపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సతీష్ నాయక్ ను గాయ పడ్డారు. గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ బాధితుడిని పరామర్శించారు. బాధితుడి స్వగ్రామం గాజులవారిపల్లి పెద్ద తండాకు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వైద్య చికిత్సలకు సంబంధించిన మెడికల్ రిపోర్ట్స్ తీసుకుని వచ్చి సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బాధితునికి సీఎం సహాయనిధి కింద సహాయం అందించేలా చర్యలు చేపడతామని సూచించారు. ఎమ్మెల్యే వెంట గ్రామ బూత్ కన్వీనర్ కృష్ణ నాయక్, డీలర్ చిన్న వెంకటరమణ నాయక్, కృష్ణ నాయక్, నాగభూషణం, సర్పంచ్ శివప్ప నాయుడు,చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.

## కళాజాత ద్వారా ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలి

### – జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కళా జాత ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన కల్పించాలని జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగించేందుకు కళాజాత కార్యక్రమాన్ని గురువారం జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 20 రోజులు పాటు కళాబృందాలు రోజుకొక చోట వీధి నాటక కళారూపం ద్వారా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా హెచ్ఐవి ప్రభావం ఉన్న 20 మండలాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ జివి రమణ, పి ఎం ఓ నాగన్న, మురళి, నారాయణ స్వామి, చైల్డ్ ఫండ్ ఇండియా రమేష్ యాదవ్ వారి సిబ్బంది, రిడ్స్ నరేష్, వారి సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మూగ జీవాలకు ఉపయోగపడుతున్న నీటి తొట్లు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రతి పంచాయతీలో మూగజీవాలకు నిమిత్తం నీటి తొట్లు నిర్మించేందుకు ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వేసవిలో మూగ పశు వులు దాహార్తి తీర్చేందుకు తోట్లను అధికారులు సిద్ధం చేశారు మండలంలో 25 పంచాయతీలు ఉండగా 30 నీటి తొట్లను మంజూరు చేయగా ప్రస్తుతం 12 నీటి తొట్లు ఉపాధి హామీ పథకం కింద నిర్మించారు. నిర్మించిన గ్రామాలలో పశువులకు దాహార్తినే తీర్చుతున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వం స్థలం లేకపోవడంతో అనుకూలమైన ప్రదేశంలో నిర్మిస్తున్నంగా ఆటంకాలు ఎక్కువ అవుతున్నాయని ఉపాధి సిబ్బంది విచారణ వ్యక్తం చేస్తున్నారు. రావుడికి పెద్దవడుగూరు గ్రామంలో నిర్మించిన నీటి తొట్ల ముగుజీవాలకు ఎంతో ఉపయోగకరంగా మారాయి. మిగిలిన గ్రామాల్లో కూడా ఇలానే పూర్తిచేస్తే పశువుల దాహార్తి సులభతరంగా మారుతుందని ఇందుకు ఆయా పంచాయతీల్లోనే ప్రజలు నాయకులు అధికారులు సహకారం అందించాలని ఉపాధి హామీ పథకం ఏపీడి పుల్లారెడ్డి తెలిపారు.



## మోడల్ డీఎస్సీ పరీక్షను సద్వినియోగం చేసుకోండి - డీఈఓ

### – ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సేవలు అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని అనంతపురం జిల్లా డీఈవో ఆఫీస్ లో జిల్లా విద్యాధికారి ఎం. ప్రసాద్ బాబు అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ , ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్ చేతుల మీదుగా ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ఎం ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు డిఎస్సీ అభ్యర్థుల కోసం ఈ నెల 24న మోడల్ డీఎస్సీని నిర్వహించడం చాలా గర్వకారణమని అభ్యర్థులందరూ ఈ సదాకాశాన్ని వినియోగించుకొని పోటీ పరీక్షలలో విజేతలై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ రాయడానికి ఇలాంటి మోడల్ పరీక్షలు రాయడం శు భపరిణామం అని అభ్యర్థులందరికీ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ మాట్లాడుతూ.. ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పేపర్ను మేధావులు గొప్ప ప్రొఫెసర్ల చేత క్వశ్చన్ పేపర్ ను తయారు చేయించి అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉన్న ఈ మోడల్ పరీక్ష లో అభ్యర్థులు పాల్గొని తమ ప్రతిభను నైపుణ్యాన్ని చాటి చెప్పడం వలన భవిష్యత్ జరగబోయే మెగా డీఎస్సీ లో సులువుగా ఉద్యోగాన్ని పొందవచ్చునని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతని దృష్టిలో




ఉంచుకొని ఈ మెగా డీఎస్సీని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు సుంకర రమేష్ మాట్లాడుతూ.. ఈ మోడల్ పరీక్షలో పాల్గొనే అభ్యర్థులు ఈనెల 18వ తారీకు లోపల స్థానిక ఆర్ ఎఫ్ రోడ్ 13/186 డోర్ నెంబర్ లో గల ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో గాని ఆన్లైన్లో గాని తమ దరఖాస్తులను అందజేయ వచ్చునని మరిన్ని వివరాల కొరకు 9059055965 నెంబర్ కు ఫోన్ చేయగలరని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ఎం .చంద్రశేఖర్ కృష్ణకుమార్ , జె.వెంకటాద్రి, రొల్ల భాస్కర్ ,అనిల్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు డిష్ ప్రకాష్ , సునీల్ రాయల్ ,మాధవ , అక్కులప్ప ,ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కె.మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే బహుజనుల సాధికారత

### – బీఎస్సీ రాష్ట్ర కో ఆర్డినేటర్, మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు

### – ఎస్సీ, బీసీలను చైతన్య పరచడానికే సంకల్ప సభలు - పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ కుమార్

రాయదుర్గం, మేజర్ న్యూస్: బహుజనులు ప్రభుత్వాలు అందించే పథకాలు ఎలా పొందాలి అని ఆలోచిస్తున్నారని , చైతన్యం పొంది ఓటు అనే వజ్రాయుధంతో రాజ్యాధికారం సాధించిన, రోజునే బహుజనుల సాధికారత సాధ్యపడుతుందని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్, మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు అన్నారు. పట్టణంలో బళ్లారి రోడ్డులో ఉన్న నేషనల్ ఫంక్షన్ హాలులో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇంచార్జి చిందనూరు నాగరాజు అధ్యక్షతన గురువారం జరిగిన బహుజన సంకల్ప సభలో ఆయన తోపాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందల గౌతమ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ



రాజకీయ దోపిడీ నుండి బీసీలు తమను తాము రక్షించుకోవాలంటే బహుజనులకు అండగా నిలిచే బహుజన్ సమాజ్ పార్టీ వెంట నడవాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న బహుజనులు రాజ్యాధికారంతోనే అన్ని రంగాల్లో రాణించి, బహుజనులు పట్టుదలతో ముందడుగు వేస్తారో అప్పుడే వారి జీవితాలు మారుతాయన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ఆర్ జే మలికల్లు, జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు, ఉపాధ్యక్షులు కుళాయప్ప, న్యాయవాదుల బీఎస్పీ ఫోరం నాయకులు నారాయణప్ప, రాయలసీమ ఇంచార్జి చిందనూరు నాగరాజు, రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జి కృష్ణ , అధ్యక్షులు జయ చంద్ర, కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు తిప్పేస్వామితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కార్మిక సంఘాలు, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. గురువారం సిఐటియు కార్యాలయము,లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, ఏఐయుటియుసి జిల్లా కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ..బ్రిటిష్ వారీ తో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల




ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా జిల్లా కోశాధికారి సాంబశివ సీనియర్ నాయకులు రామకృష్ణ నాయకులు ఏఐయుటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ సిఐటియు నాయకులు పుట్టపర్తి మండల కన్వీనర్ గంగాధర్ కొత్తచెరువు మండల కన్వీనర్ ముత్యాలప్ప బుక్కపట్నం మండల కన్వీనర్ అంజి తో పాటు వివిధ రంగాల కార్మికులు సరస్వతి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు రక్షణ కరువవుతోంది..

**-పత్రికా స్వేచ్ఛకు కుట్ర**
**-సాక్షి ఎడిటర్‌పై వేధింపులు ఆపాలి**
**-పట్టణ సీఐ నాగేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేసిన ఏపీయు డబ్ల్యుజే నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యానికి నిలువుటద్దం పత్రికా స్వేచ్ఛ అని, ఇటీవల కాలంలో పాత్రికేయులకు రక్షణ కరువవుతోందని, సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై వేధింపులు ఆపాలని కోరుతూ ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షుడు జానపాటి మోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జీవీ నారాయణ, జిల్లా కమిటి సభ్యుడు పూల మూర్తి ప్రసాద్, రమేష్ నాయుడు, బావిశెట్టి, పామాల నాగేంద్ర, గౌరవాధ్యక్షుడు విజయభాస్కరరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని సాక్షి ఎడిటర్ ధనుంజయెడ్డి ఇంటిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి అనుమతి సోదాలు చేయడం దారుణమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం. అంతకు ముందు నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పది కాలాల పాటు విరాజిల్లాలంటే పత్రికా స్వేచ్ఛను రక్షించాలన్నారు. నిజాలు నిర్భయంగా రాసే పాత్రికేయులపై వేధింపులు ఆపాలన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు పత్రికాస్వేచ్ఛ కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే సంఘం జిల్లా నాయకులు గోల్డ్ ప్రసాద్. బిల్లే.జయశంకర్, డివిజన్ నాయ కులు'సంద్ర రమేష్, కళ్యాణ్, ఇలియాజ్‌లతో పాటు ఏపీయు డబ్ల్యూజే ఎఫ్ గౌరవాధ్యక్షుడు శ్రీశైలం భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్



**రామగిరి మేజర్ న్యూస్:** నిత్యం రాజకీయాల్లో బిజీగా ఉంటూ ప్రజల సమస్యలను తీర్చుకుంటూ ఉండే మన ధర్మవరం టిడిపి ఇంచార్జీ పరిటాల శ్రీరామ్ గురువారం మండలంలో పలు శుభకార్యాల్లో పాల్గొని టిడిపి కార్యకర్తలతో నూతన ఉత్సాహంతో గడిపారు. మండలంలోని పేరూరు పంచాయతీ పేరూరు సమీపంలో హనుమాన్ బ్రిక్స్ వారి నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కి టిడిపి కార్యకర్తలు ఘనసాగతాన్ని పలికారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ హనుమాన్ బ్రిక్స్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, రామగిరి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వడ్డే సుబ్బు, కుంటిమద్ది రఘు రాములు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ కి మద్దతుగా రాప్తాడు మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు రాప్తాడులో ర్యాలీ నిర్వహిస్తున్నామని మాజీ సైనికులు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ కులమతాలు , రాజకీయాలకు అతీతంగా దేశం కోసం మేమందరం ఒక్కటే అనే సందేశం ఇవ్వడం కోసం నియోజకవర్గ ప్రజలందరూ భారీగా పాల్గొని దేశం కోసం మన ఐక్యతను చాటగలరని మాజీ సైనికులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం సభ్యులు జి సుదర్శన్ రెడ్డి పరమేష్ రెడ్డి , ఎం నల్లపురెడ్డి, సురేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ గోరంట్ల మండలం లోని కమ్మల వాండ్ల పల్లి వద్ద జీన్ హేన్రీ డునాంట్ కు పూలమాలతో స్మరించుకొన్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. 34మంది రక్తదాతలు రక్తదానం చేశారు. కోడికొండ చెక్ పోస్ట్ నందు సమర్థన్ ట్రస్ట్ శిక్షణ పొందుతున్న వికలాంగులకు 30 కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి జిబి. విశ్వనాథ్, మేనేజింగ్ కమిటీ సభ్యులు దేవాంగం జగదీశ్వర్, పవిత్ర, కుమార్ రెడ్డి, బెస్ట్ యూనివర్సిటీ వైఛాన్సలర్ అనురాధ ఘర్, రిజిస్టర్ జయ ప్రకాష్, డీన్ ఏబీఎన్ శర్మ, ఏవో శ్రావణీ, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ బి రమేష్, హిందూపురం గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ సెంటర్ సిబ్బంది, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరి
# జీవితాల్లో వెలుగులు



**ధర్మవరం మేజర్ న్యూస్:** తాను మరణించిన ఇద్దరి జీవితాల్లో వెలుగులు నిం పాడు పట్టణంలోని రాంనగర్‌కు చెందిన కోదండరామాలయ సభ్యులు అన్నం వెం కటనారాయణ(80). విశ్వదీప సేవాసంఘం ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ. టెక్నీషియన్లు మృతుని కుటుంబసభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతరంవారి అంగీకారంతో వెంకటరమణ నేత్రాలను డాక్టర్ కుళ్లాయప్ప, కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ రాఘవేంద్ర,బాస్కర్, విజయభాస్కరెడ్డి, వైద్యులుడాక్టర్ నరసింహులు నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవాసంఘం ఫౌండర్ కోళ్లమొరం చం ద్రశేఖరరెడ్డి, ప్రసిడెంట్‌గాజుల సురేశ్, ఉపాధ్యక్షులు టీసీరత్నశేఖర్‌రెడ్డి, సభ్యులు సుబ్రమణ్యం, రఘు, కేశవరెడ్డి, ధనుంజయ, ఖమ్మం మాధవ్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్ ఉన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి
## ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం భవిష్యత్ కాలజ్ఞానం బోధకుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా గురువారం నాడు స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితులు భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా వీరబ్రహ్మేంద్రస్వామి దంపతులకు కల్యాణం జరిపించారు. స్వామి ఆరాధన కళ్యాణమహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత స్వర్గస్తులైన శ్రీమతి వరలక్ష్మి, ఎర్రి స్వామి, చారి వారి కుటుంబ సభ్యులైన శ్రీమతి నీలిమ, అశోక్ కుమార్ ఆచారి సారధ్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**-అధికారులకు ఆర్డిఓ ఆదేశం.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆర్డీఓ మహేశ్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి, ప్రజలలో అవగాహన కోసం తీసుకోవాల్సిన అదనపు చర్యలపై ఆర్డీఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ...ఇసుక అక్రమ రవాణాను నియంత్రించడానికి నియమించిన మండలస్థాయి సిబ్బందికి నివారణ చర్యలు అమలులో తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. సమావేశంలో గనులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

## మృతురాలు కుటుంబానికి
## టిడిపి ఆర్థిక సహాయం..



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త మంగళ ఆంజనేయులు బార్య సావిత్రమ్మ (45) అనారోగ్యంతో బాధపడుతున్నారు.దీంతోఆ వార్డు టీడీపీ నాయకుడు టైలర్ గోపాల్ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చాజ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకుమృతురాలి భర్తకు రూ.5 వేలు అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహులు, నాగంజి, రషీద్ఖాన్, షఫీ, వంశీ, ఉపేంద్రలు పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి ఆర్థిక సహాయం
### వైసీపీ నాయకులు వేణు రెడ్డి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం సీనియర్ జర్నలిస్ట్ రాజగోపాల్, అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్నాడని తెలుసుకొని వైయస్సార్ సిపి హిందూపురం నాయకులు వేణురెడ్డి ఆర్థిక సాయంను హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులకు అందజేయడం జరిగింది. మీడియా మిత్రులు వారి సహాయాన్ని జర్నలిస్ట్ కుటుంబానికి చేరవేస్తామని వేణు రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ప్రెస్ క్లబ్ సభ్యులు, సాటి పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## 14 న అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు

**- గురుస్వామి విజయ్ కుమార్**



**ధర్మవరం మేజర్.న్యూస్:** పట్టణంలోని కేశవనగర్ లో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి విగ్రహప్రతిష్టామహాకుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహిం చనున్నట్టు గురుస్వాములు విజయ్‌కుమార్, బండ్లపల్లి వెంకటజయప్రకాశ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం విలేఖరులతో మాట్లాడు తూ... అయ్యప్పస్వామి ఆలయాన్ని దాతల సహాయంతో అతితక్కువ కాలం లో నిర్మించారు. ఈ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు నవంబర్ 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయి. ఈ ఐదు రోజులు వివిధ పూజా కార్యక్రమాలు, హెూమాలు నిర్వహించడం జరుగుతాయి. 14న తెల్లవారుజామ న స్వస్తివాచనం, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాదులు, అష్టబంధన సమర్పణం,మూలమంత్ర, అభ్యవర్తినీ, జయాది హెూమాలు జరుగుతాయి.అనంతరంమహాకుంబాభిషేకం, కళాన్యాసములు,ప్రథమ గోజ్వాలాదర్శనములు, ప్రథమ కాలార్చన, తదితర పూజలో నిర్వహించారు. ఈ మహోత్సవాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ఎంపీ పార్థసారథి, టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరవుతారన్నారు. కావున ఈ మహోత్సవాలకు భక్తాదులు తరలివచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకోవాలన్నారు.

## డ్రైనేజీ మురికి నీటితో ఇబ్బందులు పడుతున్నాం - అధికారులు పట్టించుకోరు




హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డ్( అహమ్మద్ నగర్) లో కొన్ని సంవత్సరాలుగా పెద్ద డ్రైనేజ్ మురికి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని అయితే మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని సారమ్మ, శంషుర్, నసీమా భాను,ఆయుష భాను పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి డ్రైనేజ్ సమస్యపై వివరాలు వెల్లడించారు. గతంలో నిబంధనలకు విరుద్ధంగా పొడవైన డ్రైనేజ్ నిర్మించడం తోపాటు క్లీన్ చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని వాపోయారు. డ్రైనేజ్ మురికి నీటితో నిండుకొని రోడ్లపైకి వచ్చి ఆ మురికి నీరంతా ఇళ్లల్లోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మా సమస్య పట్ల మున్సిపల్ కమిషనర్ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి డ్రైనేజ్ సమస్య పరిష్కరించి తమ ఆరోగ్యాలు కాపాడాలని కోరారు.

## రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఉన్న అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ అనంత ఆచారి, సివిల్స్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ విజయనిర్మల లు తెలిపారు. రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ కోసం ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల శాఖ ఏడు(7 ) సేవలను ప్రారంభించి ప్రజల సౌకర్యార్థం అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు మంజూరు, రేషన్ కార్డులో సభ్యుల జోడింపు, రేషన్ కార్డు విభజన, చిరునామా మార్పు, రేషన్ కార్డులో తప్పు, ఆధార్ సీడింగ్, రేషన్ కార్డ్ సరెండర్ వంటి సేవలు అందుబాటులో ఉన్నా యన్నారు. కావున అర్హులైన లబ్ధిదారులు సంబంధిత గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

## నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నూతన బస్ సర్వీసును రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. కదిరి నుండి వివిధ పట్టణాలకు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణం సురక్షిత మని.. ప్రైవేట్ బస్సులను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేసి ఆర్టీసీ ఆదాయాన్ని పెంచాలని ప్రయాణికులకు ఎమ్మెల్యే కందికుంట కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మైనుద్దీన్, టిడిపి నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపును పర్యవేక్షించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



మడకశిర మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని మడకశిర ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో గురువారం సదరం క్యాంపును వైద్యాధికారులు ఏర్పాటు చేశారు. ఈ వారంలో రెండవ రోజు పెన్షనర్ రి వెరిఫికేషన్ క్యాంప్ ను నిర్వహించామని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మంజువాణి తెలిపారు. నియోజకవర్గంలోని హేమావతి, శివరం పంచాయతీల నుండి దాదాపు 43 మంది వికలాంగుల పెన్షనర్లు సదరం క్యాంప్ లో భాగంగా పెన్షన్లను రీ వెరిఫికేషన్ ను డాక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో చేయించుకున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి, వె లుగు ప్రాజెక్ట్ అధికారులు మంజునాథ్, వెంకటేష్ నాగమ్మ హాస్పిటల్ ఆర్ఎం దివాకర్, డాక్టర్ లు హెడ్ నర్స్ ప్రమీల, హేమావతి పంచాయితీ వెల్ఫేర్ అసిస్టెంట్ భారతి, డిజిటల్ అసిస్టెంట్ మంజునాథ్, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

## శత్రు నాశన హోమంలో పాల్గొన్న సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి

మడకశిర మేజర్ న్యూస్: భారత ఆర్మీ నిర్వహించిన ఆపరేషన్ సింధూరలో భాగంగా గురువారం నీలకంఠాపురం దేవస్థానములు లో శత్రు నాశన ప్రత్యక హోమ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు దేవస్థానంలోని యాగశాలలో నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమం లో సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి సందర్భంగా జై భారత్ జై జై భారత్ అంటూ అర్చకులు నినాదాలు చేస్తూ హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి తో పాటు నాయకులు, గ్రామ ప్రజలు, అర్చకులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి, వడదెబ్బపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లి దమ్మర గుడిశలు నందు సామజిక ఆరోగ్య అధికారి నగేష్, డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష క్షయ వ్యాధి మరియు వడదెబ్బ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండవలెనని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు చేయుదురని తెలియపరచి వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన ఉండాలని వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని,కాటన్ దుస్తులు దరించాలని, ప్రయాణంలో చెప్పులు, గొడుగు,నీరు తప్పని సరి తీసుకెళ్లాలని, తరచూ నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని, రోడ్ల మీద అమ్మే చల్లని,రంగు పానీయాలు,కలుషిత ఆహారం తీసుకోరాదని, తాజా కూరగాయలని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలని, నీరు, పళ్ల రసాలు,కొబ్బరి నీళ్ళు ఎక్కువగా తీసుకోవాలని, భోజనం మితంగా తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని, పౌష్టి కాఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ పరచి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరడమైనది. ఈ కార్యక్రమములో టీబీహెచ్ వి రాజేశ్వరి, ఆశా కార్యకర్త సావిత్రమ్మ పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాలపై చర్యలు తీసుకోండి

### పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల ముందు ధర్నా




హిందూపురం మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న భాష్యం పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని స్థానిక పట్టణంలోని భాష్యం పాఠశాల వద్ద పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా వలి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న భాష్యం పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానితోపాటు అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధన పాటించకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. అదేవిధంగా విద్యార్థులకు యూకేజీ కి రూ. 25 వేలు, హై స్కూల్ కి రూ. 40 వేల వరకు ఫీజులు వసూలు చేస్తూ దానితోపాటు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, షూస్, టైలు, ఇతర సమగ్రి ఇక్కడే కొనాలి అని నిబంధన పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ పాఠశాలకు గత సంవత్సరంలో యూకేజీ ,ఎల్కేజీకి అనుమతులు లేకపోయినా పాఠశాల నిర్వహణ చేశారు. ఈ సంవత్సరం కూడా వీరికి ఎలాంటి అనుమతులు లేకపోయినా యూకేజీ ,ఎల్కేజీకి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. కనుక విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని ఈ భాష్యం పాఠశాలను సందర్శించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులుగా డిమాండ్ చేస్తున్నాను లేనిపక్షంలో విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు అటల్ నాయకులు రాజా ,నాగేంద్ర ,మహేష్, లిఖిత్, బాబావలి, జస్వంత్ ,మహేంద్ర ,వినయ్, సంతోష్ పాల్గొన్నారు.

## ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలం ఎంపీడీవో గా పి రెడ్డప్ప గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకి సిబ్బంది పూలమాలలతో స్వాగతం పలికారు. మండలంలో కూలీలకు పనులు కల్పించి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని ఎంపీడీవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఓ అ అశ్వత్తప్ప షకీర్ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అరుణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని గుత్తి అనంతపురం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయలక్ష్మి మహిళకు గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు అవులంపల్లికి చెందిన విజయలక్ష్మి సొంత గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొనడం ఈ ప్రమాదం చోటు చేసుకుంది గాయపడిన ఆమెను చికిత్స కోసం గుత్తిలోనే ప్రైవేట్ ఆస్పత్రిలు తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించి జరిగిన ఘటనపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన కురుబ రవికుమార్



మడకశిర, మేజర్ న్యూస్: తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మడకశిర నియోజక వర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప ఆధ్వర్యంలో గౌడనహళ్లి పంచాయితీ తురకవాండ్లపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు కురుబ రవికుమార్ ఆయనను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రవికుమార్ ను ఆప్యాయంగా పలకరిస్తూ, కుటుంబ స్థితిగతులను అదేవిధంగా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, హెచ్ బి నరసేగౌడ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన దుకాణదారులు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో బేకరీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్, చికెన్ పకోడా సెంటర్, హోటల్లో ఆహార భద్రత అధికారిణి అని కదిరికి చెందిన ఆశాభి అనే మహిళ ఒక్కొక్క షాపు నుండి 1500 రూపాయలు వరకు డిమాండ్ చేసి వసూలు చేసిందని గురువారం హ్యూమన్ రైట్స్ సభ్యులు శ్రీనాథ్ తోపాటు దుకాణదారులు నవీన్ కుమార్, బాలాజీ, వనజమ్మ గోపాల్ షాకీర్, దేవేంద్రలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# మురికి కూపంగా మారిన సిడి ఆసుపత్రి

**- 120 ఏళ్ల చరిత్ర ఉన్న ఆసుపత్రి నిర్వహణ అస్తవ్యస్తం - పట్టించుకోని ఉన్నతాధికారి**
**- బందలదొడ్డిగా మారిందని తీవ్ర ఆరోపణలు - జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటిస్తున్న పరిస్థితి ఇంత దయనీయం**
**- స్వచ్ఛ ఆంధ్రకు తూట్లు పొడుస్తున్న వైనం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో 120 ఏళ్ల ఘన చరిత్ర ఉన్న సిడి ఆసుపత్రి వ్యవహారం మురికి కూపంగా మారింది. ఉన్నతాధికారి నిర్లక్ష్యం నేపథ్యంలో అస్తవ్యస్తంగా పాలన ఉండడంతో పరిస్థితి అత్యంత ఘోరంగా ఉంది. ఆసుపత్రి ప్రాంగణంలో నిత్యం పశువుల సంచారం, చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. అదేవిధంగా మురికి నీరు కూడా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న కనీసం వాటిపై చర్యలు తీసుకోవడంలో వాటిని తొలగించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు.

### ఎటు చూసినా అపరిశుభ్రత...

120 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సిడి ఆసుపత్రిలో దాదాపుగా ఎకరాల మేర ఆసుపత్రి వ్యాపించి ఉంది. కానీ ఆసుపత్రి ప్రాంగణంలో ఎటు చూసినా మురికి అపరిశుభ్రత నెలకొని ఉంది. కనీసం అపరిశుభ్రతను శుభ్రం చేయించాల్సిన బాధ్యత కూడా లేకుండా



అత్యంత దయనీయంగా దౌర్భాగ్యంగా అక్కడి పరిస్థితి నెలకొంది. అక్కడికి వచ్చే వారంతా వైద్యులే అయినప్పటికీ రోగులకు మాత్రం పరిశుభ్రంగా ఉండాలి పరిశుభ్రతను పాటించాలి అంటూ నీతి వాక్యాలు మాత్రమే చెబుతూ తాము మాత్రం పాటించమని సిడి ఆసుపత్రిని భ్రష్టు పట్టించారు.

### చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలు

నగరం నడిబొడ్డున ఉన్న డి సి హెచ్ ఎస పరిధిలోని సిడి ఆసుపత్రి వ్యవహారం అత్యంత ఘోరంగా



మారింది. చీకటి పడిందంటే చాలు అక్కడ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుంది. నిత్యం మందుబాబులు అక్కడ తిష్ట వేసి ఏకంగా ఆసుపత్రి ప్రాంగణంలోనే మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలను చేపడుతున్నారు. కనీసం వాటిని అరికట్టాల్సిన బాధ్యత కూడా అధికారులు చేపట్టడం లేదంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవ చూపి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఘన సన్మానం

**- వైసీపీ కౌన్సిలర్లకు అన్నివిధాలుగా అండగా ఉంటాం - మడకశిర మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజు**

మడకశిర,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఏపీ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మడకశిర నగరపంచాయతీ చైర్మన్ శ్రీమతి లక్ష్మీనరసమ్మ తనయుడు జయరాజ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తాడేపల్లిగూడెంలోని జగన్ మోహన్ రెడ్డి నివాసంలో గురువారం మాజీ మంత్రులు ఎచ్.బి.నరసేగౌడ్,ఉషశ్రీ చరణ్,మడకశిర వైసీపీ ఇంచార్జి ఈరలక్కప్పలతో పాటు జయరాజ్ జగన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మడకశిర నగర పంచాయతీకి చెందిన పలువురు వైసీపీ నుంచి గెలిచిన కౌన్సిలర్లు టిడిపిలోకి వలసవెల్లిన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో టిడిపి చైర్మన్ గిరి




దక్కించుకునేందుకు మెజారిటీ కౌన్సిలర్లు ప్రస్తుత చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం నకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన విషయం తెల్సిందే. ఇదే నెల 15న ప్రస్తుత చైర్మన్ పట్ల అవిశ్వాస తీర్మానం పెట్టనున్నట్లు ప్రచారం జోరందుకున్న నేపత్యంలో చైర్మన్ తనయుడు జయరాజ్ మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ని కలవడం విశేషం.ఇదే విషయాన్ని మాజీ మంత్రులు,ఇంచార్జి జగన్మహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రస్థావించడంతో స్పందించిన జగన్ తమ స్వార్థం కోసం పార్టీ మారిన కౌన్సిలర్ల ను పార్టీ క్షేమించదని తేల్చి చెప్పారు. పార్టీలోనే ఉంటున్న సదరు కౌన్సిల్లర్లకు భవిష్యత్తులో మంచి అవకాశం కల్పించడం ఖాయమని స్పష్టం చేస్తూ భరోసా నిచ్చారని మాజీ మంత్రులు నరసేగౌడ్,శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ కన్వీనర్ ఉషశ్రీ చరణ్,పార్టీ ఇంచార్జి ఈరలక్కప్పలు తెలిపారు.

# భూ సేకరణ పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి..

**- కలెక్టర్ టిఎస్ చేతన్**

పుట్టపర్తి. మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టి న భూసేకరణకు సంబం ధించి అన్ని పనులను సత్వరమే పూర్తి



చేయా లని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్హెచ్ 342 , ఎన్హెచ్ 716 జి,జాతీయ రహదారుల వివిధ భూ సేకరణకు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపై వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబం ధిత రెవెన్యూ డివిజన్ అధికారులు, సంబంధిత అధికారులు కలెక్టర్ కార్యాలయానికి నివేదికలను అందజేయాలని ఆదేశించారు ఎన్హెచ్ 342:ప్యాకేజీ 1.బుచ్చయ్యగారి పల్లి సమస్యను గ్రామపంచా యతీ ప్రజల సమక్షంలో అభిప్రాయ సేకరణ చేపట్టి సమస్యను పరిష్కరించాలని తెలిపారు.ప్యాకేజీ 2 క్రింద పెడబల్లి, కప్పల బండ భూసేకరణకు సంబంధించి అంశాలు పెండింగ్‌లో ఉన్నా యని, ఎలాంటి పెండింగ్ లో లేకుండా సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో జాతీయ రహదారుల అథారిటీ, సంబంధిత తహసీల్దార్ లతో, రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కోడూరు పాఠశాల భవనంలో గదుల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.నవంబర్ 1వ తేదీకి ముందు జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

**- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల ను పరిష్కరించాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిలుపునిచ్చారు.



గురువారం మధ్యాహ్నం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ఆయన తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో వైద్య సేవలను అందిస్తున్న వారి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. వారికి సత్వరమే న్యాయం చేయాలని ఆయన కోరారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ప్రత్యేకంగా మాట్లాడుతానని ఆయన తెలిపారు. పోరాటలతోనే సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# పుర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడాలి

**- మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్**
**- సచివాలయ అమ్మినిటీస్ కార్యదర్శులతో సమావేశం**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో హిందూపురం మున్సిపాలిటీకి 92.50 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయించడం జరిగిందని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు సచివాలయ అమ్మినిటీస్ కార్యదర్శులు ఆయా వార్డులలో ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి ప్రతివార్డు సందర్శించి వార్డుల్లో ప్రజలకు అత్యవసరమైన రహదారులు, కాలువలు ఏర్పాటు చేయు నిమిత్తం ప్రాధాన్య పరంగా ప్రతిపాదనలు చేసి నివేదికను అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ డి రమేష్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు మరియు కార్యదర్శులతో మున్సిపల్ చైర్మన్ తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 66 కోట్లతో ఇప్పటికే ప్రతిపాదనలు అన్ని వార్డుల్లో ఉన్నాయని అయితే గత ఆరు సంవత్సరాలుగా కొన్ని కొన్ని వార్డులలో ఇతరత్ర నిధులతో ఇప్పటికే రోడ్డు పూర్తయి ఉంటే వాటిని మినహాయించి కొత్త వాటికి ప్రతిపాదనలు చేయాలని పేర్కొన్నారు. 92.50 కోట్ల రూపాయలతో వేసిన ప్రతిపాదనలు ఎమినిటి సెక్రటరీలు ప్రతి వార్డులలోకి వెళ్ళి రోడ్లు, కాలువలు, లైటింగ్ వంటివి ప్రతిపాదనలలో తెలిపినట్లు పరిశీలించి రెండు రోజులలో తదుపరి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎమ్.ఈ. మోహన్, డి.ఈ.ఈ. లు వాణి, ఆనందరాజు, ఏ.ఈ.లు జనార్ధన్, శంకర్ ధీరజ్, ఎమినిటి సెక్రటరీలు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని డబురువారిపల్లి లో ఉత్తమ్మ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఆ కుటుం బానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే జంబు లవాండ్ల పల్లి గ్రామంలో ఆర్టీసీ డ్రైవర్ జయచంద్ర, వారి కుటుంబ సభ్యులు తిరుపతిలో యాక్సిడెంట్ కు గురై జయచంద్ర మనవరాలు హరిప్రియ (11) అక్కడకక్కడే మృతి చెందగా మిగతా కుటుంబ సభ్యులు గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆ కుటుంబ కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. వారికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. మండల కన్వీనర్ జయచంద్ర, తెదేపా నాయకులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

## ఆటో అదుపుతప్పి బోల్తా ఇద్దరికి గాయాలు

### - 1033 ద్వారా అనంతపురం ఆసుపత్రికి తరలింపు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బి కొత్తపల్లి వద్ద ధాబా సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడి కళ్యాణదుర్గం కు చెందిన ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అనంతపురంలో పను ముగించుకొని కళ్యాణదుర్గం కు వెళ్తుండగా ఆత్మకూరు మండలంలోని పి కొత్తపల్లి సమీపం లో ఉన్న ధాబా వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో కళ్యాణదుర్గం కు చెందిన బాబు, రహంతుల్లా అనే ఇద్దరికీ తీవ్ర గాయాల య్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 1033 నేషనల్ హైవే అథారిటీ వారి అంబులెన్స్ సహాయంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. వారిలో బాబు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామ్లా నాయక్ తండాకు చెందిన శంకర్ నాయక్ (55) అనంతపురం ఆస్పత్రి లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు బంధువు లు తెలిపారు. వివరాల్లోకెళితే.. తవ లం గ్రామం పొలంలో సర్వేనెంబర్ 2025-1 లో 5 ఎకరాల విస్తీర్ణం గల భూమి పెద్దల అనుభవించుకుంటూ ప్రభుత్వ భూమిని వారసుల పంపకాలలో మృతుడి శంకర్ నాయక్ తన సోదరి అంత భూమికి పట్టా పొందిందని అందులో నాకు సగభాగం రావా లని పొలం వద్ద వివాదంలో 4 రోజుల క్రితం ఘర్షణ పడి పురుగుల మందు తాగడంతో కదిరి ఆసుపత్రికి తరలిం చగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదే హాన్ని తహసిల్దార్ కార్యాలయం వద్ద తీసుకొచ్చి ఈ భూ వివాదంపై రెవిన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేక పోయిందని మృతుడి కుమారుడు రమేష్ నాయక్ వాపోయాడు. ఈ విషయంపై తహసిల్దార్ శోభసు వర్ణమ్మకు వివరణ కోరగా... మృతుడి సోదరి భర్త 1998లో డి. పట్టా పొందారని ఒకే కుటుంబంలో రెండు డి. పట్టాలు ఉండడంతో ఒకటి రద్దు పరచడానికి ఉన్నత అధికారులకు సిఫారసు చేశానన్నారు.

# నేడు కలెక్టరేట్ ఎదుట ఏపీటీఎఫ్ ధర్నా..

### - సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ రాయల్, సిరాజుద్దీన్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విద్యావ్యవస్థలో అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా అనంతపు రం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షు లు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు తెలిపారు. గురువారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశం లో వారు మాట్లాడారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తలపెట్టిన ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా అన్ని జోన్లలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు ఉపాధ్యాయులు కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ బి వెంకటరమణ, జీవో కమిటీ కన్వీనర్ బాల రామ్మోహన్, జిల్లా నాయకులు హనుమంతు, రామమూర్తి ప్రసాద్, ఫక్రుద్దీన్, నస్రుల్లా, మధుసూదన్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో

# వసూళ్ల పర్వం..

### నిలదీసిన ఏఐఎస్ఎఫ్... కళాశాల వద్ద ధర్నా...

### ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ ఉమామహేష్ డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులతో కళాశాలకు రాకపోతే విద్యార్థులు నుండే డబ్బులు ఎందుకు వసూళ్లు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఉమా మహేష్ ప్రశ్నించారు. శు క్రవారం స్థానిక ఐటిఐ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఒకరోజు ఆబ్సెంట్ అయితే 200, వారం రోజులు ఆబ్సెంట్ అయితే వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో పనుల కోసం విద్యార్థులతో డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసిందని, విద్యార్థులతో డబ్బులు వసూలు చేస్తున్న ఐటిఐ ఉపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి నాని, నగర సహాయ కార్యదర్శి సమీర్, సాయి ప్రవీణ్ బాబు జాన్ ప్రశాంత్, కళాశాల విద్యార్థులు జగన్ కిరణ్ ప్రేమ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం. 404,405 రద్దు రద్దు చేయాలి

### - ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజా సంఘాల ఐక్యవేదిక బహిరంగ లేఖ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శు క్రవారం జిల్లా పర్యటన సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖను గురువారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఐక్యవేదిక నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలను దెబ్బతీసే కాలువను మల్యాల నుండి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కులతో కాలువ వెడల్పు, జీడిపల్లి నుండి మెయిన్ కెనాల్ వరకు కాలువ లైనింగ్ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రచారం సందర్భంగా అప్పటి ప్రతిపక్షనేత చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచుతామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం ఆ హామీను పక్కన పెట్టి కాల్వ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు కుదించి కాలువను వెడల్పు చేయడం అనంతపురం జిల్లా రైతాంగానికి అన్యాయం చేయడమే అన్నారు. ఏళ్లు గడుస్తున్న హంద్రీనీవా ప్రాజెక్టును పనులను పూర్తి చేసి పూర్తి చేయలేకపోతు న్నారని, ఇందుకు రాజకీయ పార్టీలు సమాధానం చెప్పాలన్నారు. హంద్రీనీవా పనులు గత 14 సంవత్సరాల కాలంలో ఏ సంవత్సరంలో ఎంత ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జలసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రామ్ కుమార్, సాగునీటి రంగ నిపుణులు ఎస్ఎం భాష, సిపిఎం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం బాల రంగయ్య, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, యేసు రత్నం, రాయలసీమ విద్యావంతుల వేదిక చంద్రప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, సాహిత్య అకాడమీ గ్రహీత రచయిత హరినాథ్ రెడ్డి, క్రైస్తంగం జిల్లా ఉపాధ్యక్షులు బిహెచ్ రాయుడు, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.